# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 321 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.19.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కేబినెట్ భేటీ ముఖ్యాంశాలు

### సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 18

రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం. ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేశారు. రాజధాని అమరావతిలో భూ కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా అంశంపై ఇటీవల రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక అసెంబ్లీలో తీర్మానం చేయాలని నిర్ణయం. రాష్ట్ర యూనిట్ గా వర్గీకరణ అమలు చేయాలని నిర్ణయం. నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేటు యూనివర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం. పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం పచ్చజెండా. వైఎస్సార్ జిల్లాకు కడప యాడ్ చేసి.. వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణము. గత ప్రభుత్వ కాలంలో కడప పేరు తొలగింపు. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు ఇకపై తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం.సిఎం కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు ఆమోదం.

## అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ,



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు, ఎమ్మెల్యేలు.

## సాయంత్రం 4 గంటలకు ఢిల్లీకి సీఎం చంద్రబాబు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18

కేంద్రమంత్రి చౌహాన్ ఇంట్లో వేడుకకు హాజరు రేపు బిల్‌గేట్స్‌తో సమావేశంకానున్న చంద్రబాబు విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో.. ఏపీకి సహకారం అందించనున్న గేట్స్ ఫౌండేషన్ రేపు సాయంత్రం తిరిగి అమరావతికి సీఎం చంద్రబాబు 20వ తేదీ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొననున్న సీఎం 20న తిరుమల వెళ్లనున్న చంద్రబాబు, కుటుంబ సభ్యులు.

## ఒక హామీ నెరవేరితే బాధ్యత తీరినట్టు కాదు.

### లక్షలాది బతుకులకు అది వెలుగు దారి కావాలి.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18

చేనేత కళాకారులకు 200 యూనిట్లు పవర్ లూమ్ ఉన్నవారికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే హామీని నిలబెట్టుకున్నాం : మంత్రి నారా లోకేష్.

## లండన్ వెళ్లిన చిరంజీవి.. రేపు అవార్డు స్వీకరణ !



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

కళారంగంలో మెగాస్టార్ చిరంజీవి చేసిన కృషికి యూకే ప్రభుత్వం రేపు ఆయనను సన్మానించనుంది. 'లైఫ్‌ఎమ్ అచీవ్మెంట్ అవార్డు'ను మెగాస్టార్కు యూకే పార్లమెంట్ ప్రదానం చేయనుంది. ఈ క్రమంలో ఆయన లండన్ చేరుకోగా అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. గత ఏడాది ఆయన్ను పద్మవిభూషణ్ అవార్డు, ఏఎన్ఆర్ జీవిత సాఫల్య పురస్కారం వరించిన సంగతి తెలిసిందే

## చక్కని వాగ్ధాటి, అర్థవంతమైన భాష సరలితో డైట్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు అమలుపై వివరణ ఇచ్చిన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

ఆమె ఉన్నత విద్యావంతురాలు, ప్రతి విషయాన్ని కులంకషంగా పరిశీలించి, ప్రతిపక్షాలకు సరైన రీతిలో సమాధానమిచ్చే జ్ఞానవంతురాలు. తన దగ్గర ఉన్న శాఖలపై పరిపూర్ణమైన అవగాహన తో మంత్రి సీతక్క ఈరోజు అసెంబ్లీలో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు చక్కని వాగ్ధాటి, అర్థవంతమైన భాషా సరళితో వివరణ ఇచ్చారు. కాస్మోటి చార్జీలను ఉద్దేశించి మంత్రి సీతక్క

మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జెస్ ఏడేళ్ల తర్వాత 40% పెంచామని చెప్పారు. 16 సంవత్సరాల తర్వాత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాస్మోటిక్ 212% పెంచాము. నేను కూడా ఎస్టీ గర్ల్స్ హాస్టల్ ములుగులో చదివానన్నారు..ఆనాడు అవకాశాలు తక్కువగా ఉన్నా. ఎంతోమంది పట్టుదలగా చదువుకొని అత్యున్నత స్థానాల్లోకి వచ్చారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓసీలలో కూడా పేదలు పెద్ద ఎత్తున హాస్టల్ లోకి వస్తున్నారు.సరైన తిండి పౌష్టికాహారం లేకుంటే చదువుకునే టైంలో అర్ధాకళి కడుపు మాడుతుంటే నిద్రిస్తా ఉంటది. చదువుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే పిల్లలకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలన్న ఉద్దేశంతోపెద్ద ఎత్తున డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచమన్నారు. పిల్లల భవిష్యత్తు మన చేతుల్లో ఉంది కాబట్టి విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నాం. విద్యార్థులె దేశ మానవమనరులు, వారి జీవితాలను సమున్నతంగా పెంచేందుకు వాళ్ళ నాలెడ్జ్ ను పెంచేందుకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకొని చర్యలు చేపడుతున్న అని వివరించారు. కక్షిత ఆహారము కల్తీ జరిగితే చర్యలు తీసుకుంటున్నాం. మన ఐఎఎస్ ఆఫీసర్లను నైట్ హాల్ట్ చేయిస్తున్నాం. మంత్రులు ఎమ్మెల్యేలు కూడా హాస్టల్లో బసవిస్తున్నారు. మంచి విద్య పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తున్నాం.నాలుగు నెలల కాలంలో 499 కోట్లకుపైగా ఖర్చు చేశాం.కేంద్ర ప్రభుత్వం బడి పిల్లలకు స్కాలర్షిప్ లను రద్దు చేసింది ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, నూతన విద్యా విధానమని పెద్దపెద్ద మాటలు చెప్పి విద్యార్థులకు అందే స్కాలర్షిప్ ల విధానాన్ని రద్దు చేసింది.విద్యారంగం మీద కేంద్ర ప్రభుత్వ వైఖరి బొట్టుపసే తప్ప బోనం లేదన్నట్టుగా ఉంది. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలి. పేద మధ్యతరగతి కుటుంబీకులే ప్రభుత్వము మీద ఆధారపడతారు కాబట్టి కేంద్రం కూడాకేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి అని కోరారు

## బి ఆర్ ఎస్ బిజెపి బీసీ ల వ్యతిరేకి, బీసీ రిజర్వేషన్ల పెంపుకు సంబంధించిన బి ఆర్.ఎస్ వ్యాఖ్యలపై మాటల తూటాలను పేల్చిన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

సమ్మక-సారలముల వారసత్వం, మాట తప్పదు మడమ తిప్పని గుణం, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ గా ఉన్న మంత్రి సీతక్క గారు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుపై బి ఆర్ ఎస్. వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అపరిచితుడు సినిమాలో మాదిరిగా బి.ఆర్.ఎస్ తన వైఖరి మారుస్తూ వస్తోందన్నారు. ఉదయం రాము రాత్రి రేమోగా మారినట్లుగా వారి వ్యవహార శైలి ఉందని విమర్శించారు. ఉదయం రిజర్వేషన్ల పెంపు బిల్లుకు సంపూర్ణ మద్దతూ ప్రకటించిన బ్రస్ సాయంత్రం కాగానే సన్నాయి నొక్కులు నొక్కుతోందని విమర్శించారు. ఈటెల రాజేందర్ పైన కోపంతో ముదిరాజులకు బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వం చేసిన కులగణన కి , బి.ఆర్.ఎస్ మొదటి నుండి వ్యతిరేకంగా ఉందన్నారు. ల్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనార్టీ, ఎస్టి రిజర్వేషన్లను పెంచలేదు. అధికారం కోల్పోయే ముందు ఎస్టీ రిజర్వేషన్లను పెంచినట్లు డ్రామాలు ఆడారన్నారు. రాజీవ్ గాంధీ,ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు. వారు రిజర్వేషన్లకు వ్యతిరేకమని అవస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో కులగణన చేపట్టడం జరిగింది. అన్ని రకాల న్యాయ నిపుణులు సలహాలు సూచనలు తీసుకొని కూలగణన చేశాం. బిజెపి వాళ్ళు ఇది సాధ్యం కాదు అని అంటున్నారు మొన్న ఈటెల మాట్లాడుతూ ఇది సాధ్యం కాదు అని ముందే ప్రిపేర్ అవుతున్నారు. బడుగు బలహీనర్గాలకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలి అని రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ కుల గణన చేపట్టిన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడిచి కూల్చింది. బిజెపి బీసీ వ్యతిరేకి అని అన్నారు

## ఏపీ ఎమ్మెల్సీల ఫొటో సెషన్ లో ఆసక్తికర పరిణామాలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18

మీతో ఫొటో దిగడం నా అదృష్టం అంటూ చంద్రబాబుతో డిప్యూటీ ఛైర్మన్ జాకియా ఖానం వ్యాఖ్యలు డిప్యూటీ ఛైర్మన్ మాటలకు ఖంగుతిన్న వైసీపీ ఎమ్మెల్సీలు మీతో విడిగా ఫొటో దిగాలంటూసీఎంచంద్రబాబును కోరిన ఎమ్మెల్సీ కేవీస్ లక్ష్మణ రావు లఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో ఆలపాటి రాజాపై ఓడిన కేవీస్ లక్ష్మణరావు లక్ష్మణరావు అడిగిన వెంటనే ఫొటోకు సీఎంఅవకాశం మండలిలో ఛైర్మన్ తమకు సరిగా మైక్ ఇవ్వట్లేదనిసీఎం, ఛైర్మన్ సమక్షంలో నారా లోకేష్ సరదా వ్యాఖ్యలు పట్టుబట్టి మీరే మైక్ తీసుకోవాలంటూ సీఎం వ్యాఖ్యలు ఫొటో సెషన్ ముందు వరుసలో అవకాశంఉందా అని అడిగిన బొత్స మండలి ప్రతిపక్ష నేతగా

మీకు ముందు వరుసలో సీటు ఉందని చెప్పినచీఫ్ విప్‌పంచుమర్తి అనురాధ

పొరపాటున వేరే కుర్చీలో కూర్చున్న బొత్స

డిప్యూటీసీఎంసీటుకుఇబ్బందిఅవుతోందనిగమనించి బొత్సనిలేపకుండామరో కుర్చీ ఏర్పాటు వేయించిన మంత్రి నారా లోకేష్

## మే 20న దేశవ్యాప్త సమ్మె

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: ప్రయివేటీకరణను నిలిపివేయడంతో పాటు పలు డిమాండ్లతో మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జాతీయ సమావేశం జరిగింది. దేశవ్యాప్త సమ్మెపై రెండు నెలల పాటు ప్రచారం నిర్వహించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. లేబర్ కోడ్ రద్దు చేయడం, ఇండియన్ లేబర్ ప్రయివేటీకరణను నిలిపివేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం, నెలవారీ కనీస వేతనం రూ. 26,000, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9,000 అందించడం సహా పలు డిమాండ్లు ఉన్నాయి.

## ఆదర్శ దంపతులు పోరిక అర్పిత లక్ష్మణ్ నాయక్ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బంజారా అసోసియేషన్ మిత్రబృందం...



హనుమకొండ జిల్లా మార్చి 18 నివాస్ న్యూస్ ప్రతినిధి

హనుమకొండ జిల్లా బంజారా గిరిజనలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బంజారా అసోసియేషన్ సీనియర్ నాయకురాలు పోరిక అర్పిత లక్ష్మణ్ నాయక్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వీ ఎన్ నాయక్ ఆధ్వర్యంలో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి ఆ దంపతులను సత్కరించడం జరిగింది మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటూ ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గూగ లోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్ కెలోత్ సత్యమ్మ బిక్షపతి నాయక్ జాటోత్ కిషన్ నాయక్ జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్ భూక్య శ్రావణ్ కుమార్ పోరిక రమేష్ నాయక్ బానోత్ ఈర్య నాయక్ బిల్డర్ ముఖ్య రాజు నాయక్ తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల పై చర్యలు తీసుకోవడం అభినందనీయం

తప్పుడు ప్రకటనలు ఇచ్చే సెలబ్రెటీలు
అబద్దపు హామీలిచ్చే రాజకీయ నాయకులపై
చర్యలు తీసుకోవాలని డిమాండ్
నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్




పటాన్ చేరు: మార్చ్ 18 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల పై చర్యలు తీసుకోవడం అభినందనీయమని తప్పుడు ప్రకటనలు ఇచ్చే సెలబ్రెటీలు అబద్దపు హామీలిచ్చే రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. నిత్యం ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక విధాలుగా మోసపోతున్నారని డ్రగ్స్ గంజాయి సైబర్ క్రైం ల వల్ల ఆరోగ్యపరంగా ఆర్థికంగా నష్టపోతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ప్రజలకువీటి పట్ల అవగాహన కల్పించాల్సిన సెలబ్రిటీలు రాజకీయ నాయకులు కూడా తప్పుడు ప్రకటనలతో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నరని అటునవ్వి వారిపైన చర్యలు తీసుకునివ్యవస్థను అభివృద్ధి చేయాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది.

## బి.సి కాలనీలో నూతన అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలనీ అదనపు కలెక్టర్ కి వినతి

## అంబేద్కర్ యువజన సంఘం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ పట్టణ కేంద్రలోని మహాత్మ బాపూలే కాలనీ.బి.సి కాలనీలో సంచార తెగకు చెందిన బుడగజంగాలు మరియు డక్కలి సామాజిక వర్గానికి చెందిన పిల్లలు దాదాపు 60 మంది దాకా ఉన్నారని,ఈ పిల్లలు పుట్టుకతోనే తీవ్రమైన పౌష్టికాహార లోపంతో అనేక అనారోగ్యాలకు గురి అవుతున్నారని,వీరికోసం అక్కడ నూతన అంగన్వాడి సెంటర్ను ఏర్పాటు చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ బెన్ శాలం కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా వారితో మాట్లాడుతూ వీరి తల్లిదండ్రులకు ఉన్న నిరాక్షరాస్యత,సామాజిక వెనుకబాటుతనం వీరి పిల్లలకు కూడా వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ...ఇప్పటికీ కూడా ఈ కాలనీకి కనీసం ఒక కిలోమీటర్ పరిధిలో కూడా అంగన్వాడి సెంటర్ లేకపోవడం విచారకరం.కావున వెంటనే మహత్మ బాపులే బి.సి కాలని కాలనిలోని పేద పిల్లలకు అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పౌష్టిక ఆహారాన్ని,పూర్వ ప్రాథమిక విద్యను అందించి,అందరితో పాటు చదువు, ఆరోగ్యంగా బ్రతికే హక్కును ప్రభుత్వాలు వారికి కల్పించాలని కోరడం జరిగింది. దీనికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు మీ యొక్క వినతి పత్రాన్ని ఫార్వర్డ్ చేయిస్తానని,అంతేకాకుండా నూతన అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తనవంతుగా ప్రయత్నం చేస్తానని కూడా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్ , క్రియాశీలక సభ్యులు శ్రీహరి,తేజ, రమేష్,రవి కుమార్,శ్రీనివాస్,క్రాంతికుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడిగండ్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో పల్లె దవాఖాన ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్ – మక్తల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా మక్తల్ నియోజకవర్గం విద్య / వైద్యానికి వెనుకబడిన ప్రాంతం ఇక్కడి ప్రజలు చాలా బీదరికానికి చెందినవారు , నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ నేడు ఎమ్మెల్యే సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, శాసనసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామ పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, దాదాపుగా 85మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా38మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహాబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో ఎమ్మెల్యే సహకారం పట్ల గుడిగండ్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు , ప్రతి ఒక్కరూ ఇట్టి ఉచిత వైద్య క్యాంప్ లను సద్వినియోగం పరుచుకోవాలని కోరడం జరిగింది, సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే మాటతో కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైనటువంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కంటి ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందించడం జరుగుతుందని ఈ సందర్భంలో తెలపడం జరిగింది, ఇట్టి క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని అభినందించడం జరిగింది, అదేవిధంగా క్యాంప్ కు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సత్యంగౌడ్, , మోహన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ గుడిగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందించడం జరిగింది, ఇట్టి క్యాంప్ లో పాల్గొన్న నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ, రమేష్, భరత సింహారెడ్డి ,సిపి తిరుపతయ్య, నర్సిరెడ్డి మాజీ ఎంపిటిసి, డీలర్ శేఖర్, రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, ఖాజా హుస్సేన్, జాకీర్ శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ మండలం ప్రాథమిక పాఠశాల అనంతసాగర్ లో నేడు ఐదవ తరగతి విద్యార్థులకు



నివాస్ న్యూస్ నారాయణఖేడ్ నాలుగవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం మరియు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాహిన్, మండల విద్యాధికారిగా గోరి బి, జిల్లా కలెక్టర్ గా నిహారిక, ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, కాంప్లెక్స్ ప్రధానో పా ధ్యాయురాలుగా పావని, ఉపాధ్యాయులుగా హర్షిని, మల్లేశ్వరి, స్వాతి, లోకేష్ లు వ్యవహరించారు వివిధ పాత్రలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శోభారాణి గారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్ యాదవ్, దుర్గం పండరి, గంగా మోహన్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## వరంగల్ నగరంలో మైనర్ బాలికలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ముఠా అరెస్టు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 18

వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న కీలక నిందితురాలు ముస్కు లత. మైనర్ లతో వ్యభిచారం చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని మైనర్ సెక్స్ రాకెట్ ఏర్పాటు చేసేందుకు ఓ యువతితో ప్లాన్. తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ సహాయంతో మైనర్ బాలికను ట్రాప్ చేసిన యువతి. తన లవర్ తో కలిసి మైనర్ బాలికకు మద్యం, గంజాయికి అలవాటు. ఆపై నర్సంపేట తీసుకెళ్ళి అత్యాచారం చేసిన ముఠా. ముఠాలో కీలక నిందితురాలు లత, నవ్యతో పాటు అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ లను అరెస్టు చేసిన పోలీసులు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్

ఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సుదీర్ఘకాలం పత్రిక వృత్తిలో నిబద్ధత కలిగిన సీనియర్ జర్నలిస్టును కోల్పోవడం బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు..

## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఒరియేంటేషన్ డే





బొల్లారం: మార్చ్ 18 (నివాస్ న్యూస్ ప్రతినిధి) శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే మరియు ఒరియేంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి, కొత్వాల్ స్పందన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నృత్యలు, ఆటపాటలతో ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతియొక్కరిని అలరించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లితండ్రులకు పోటీలు పెట్టి గెలిచినా వాళ్లకు బహుమతులు అందచేశారు. విద్యార్థుల యొక్క తల్లి,తండ్రులకు మెలకువలు పాఠశాల యొక్క అభివృద్ధి ప్రణాలికలగురించి తల్లి తండ్రులకి తెలియచేయడం జరిగింది. తరవాతి తరగతులకి ప్రమోటైన అందరికి వారి తల్లి తండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికే అవకాశం చరిత్రాత్మకం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికే అవకాశం చారిత్రాత్మకం అదృష్టం కలిగించిన నియోజకవర్గ వాసులకు రుణపడి ఉంటా బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపిన మఖ్తల్ కాంగ్రెస్ నేతలురాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిరసనమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మందుల నరేందర్, శంషుద్దీన్, చిన్న నర్సిములు, కావలి తాయప్ప, గుంతలి శివ కుమార్, కావలి ఆంజనేయులు, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, శేఖర్ ,నరసింహ, చెన్నయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూరు మండలం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు మరియు పాఠశాల వార్షికోత్సవ పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో జిల్లాలోని మొదటి స్థానం తీసుకురావాలని కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ మురళీధర్ రెడ్డి డిఇఓ గోవిందరాజులు ని ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి జిల్లా మధ్యాహ్న భోజన ఇన్చార్జ్ యాదయ్య శెట్టి ఎంఈఓ మురళీధర్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల ఇంద్ర మాజీ సర్పంచ్ ఆనంద్ శీను గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ఉన్నతమైన విద్య ఉద్యోగా అవకాశాలకై ప్రాథమిక విద్యని బలోపేతం చేయాలి: ఏ జి హెచ్ ఎస్ ఊల్వనూరు స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్

## ముఖ్యమైన ప్రశ్న జవాబులపై పదునుపెట్టండి: స్పెషల్ ఆఫీసర్ సూచన



**నివాస్ న్యూస్ పాల్వంచ**

పరీక్షల సమయయం విద్యార్థుల ఎటువంటి టెన్షన్ పడకుండా ఓపికతో అలోచించి పరీక్షలు రాయాలని స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్ విద్యార్థులకు సూచించారు. సమయము తక్కువ ఉన్నందున ముఖ్యమైన సమాధానాలకు పదును పెట్టాలని తెలిపారు. గిరిజన విద్యను 6,7 మరియు 8వ తరగతులలో పూర్తి స్థాయి బలోపేతనికి జూన్ నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉండే అవకాశము ఉందని అన్నారు. అలాగే అన్ని జి పి ఎస్ పాఠశాల విద్యార్థుల చదువులను ఇప్పటికే ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఐఎఎస్ ఆదేశాలతో పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసి ప్రత్యేక చోరువతో తయారు చేసిన ఉద్దీపకము పుస్తకం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బలోపేతము చేసే దిశగా అడుగులు పడుతున్నాయని వాటితో పాటి 6నుండి 8 వరకు విద్యార్థుల చదువుల బలోపేతనికి ప్రణాళికలు సిద్ధము అవుతున్నాయి వాటిలో ముఖ్యముగా 1.విద్యార్థులు కచ్చితముగా క్లాసురూమ్ లో ఆంగ్లంలో మాట్లాడటము,2. గణితముపై ప్రత్యేక దృష్టి పెట్టేలా బోధన 3.కంప్యూటర్ ఎడ్యుకేషన్ బేసిక్స్ అందరు విద్యార్థులు నేర్చుకునేలాగ 4. జనరల్ నాలెడ్జ్ మరియు కరెంట్ అఫైర్స్ పై కూడా అన్ని తరగతుల్లో నేర్పేవిధముగా వచ్చే అకడమిక్ సంవత్సరము కొరకు ప్రణాళికలు సిద్ధము చేస్తున్నట్టు సమాచారం. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుని ఉన్నత శిఖరల్లోకి తీసుకెళ్లేవిధముగా ప్రయత్నము చేస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ ఆదేశాలను పాటిస్తూ గిరిజన సంక్షేమ విద్యా శాఖలోని సిబ్బంది అందరితో పాటు ఇతర సిబ్బంది కూడా సేవలు అందిస్తే విద్యార్థులు ఉన్నత మైన స్థానల్లోకి వెళ్లే అవకాశం ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ టి.మధుకర్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు "విజయీభవ" అని మనోధైర్యాన్ని ఇచ్చిన స్పెషల్ ఆఫీసర్ మధుకర్ కు పాఠశాల సిబ్బంది విద్యార్థులు ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ పాఠశాలగా ఎం.పీ.పీ.ఎస్ ఉయ్యాలబాడవ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

భద్రాది కొత్తగూడెం జిల్లా,లక్ష్మీదేవి పల్లి మండలం,చాతకుండా కాంప్లెక్స్ నుండి మండల ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ కేంద్రంలో జిల్లాస్థాయి ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలం ఎంపీపీ ఎస్ ఉయ్యాల బాడవ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల మనోవికాసానికి తోడ్పడుతూ.., విద్యాభివృద్ధికి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాయం ఆనందరావు(ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు), సహపాధ్యాయులు బానోత్ రాములు నాయక్(టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు డిఈఓ వెంకటేశ్వర చారి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల హెడ్మాస్టర్ లు మరియు ఉపాధ్యాయులు ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల మనోవికాసానికి కృషి చేస్తున్నందుకు గాని పలువురు ప్రముఖులు పాయం ఆనందరావు,బానోత్ రాములు నాయక్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండల ఎంఇఓ పి. కృష్ణయ్య,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సాహ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,.

# తెలంగాణలో త్వరలో పెరగనున్న మద్యం ధరలు?




**హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 18**

అసెంబ్లీ సమావేశాల తర్వాత మద్యం ధరలను 18% పెంచే యోచనలో రేవంత్ సర్కార్ బ్రాందీ, విస్కీ, జిమ్, రమ్ ధరలు 18% పెంచే ఫైల్ రేవంత్ రెడ్డి దగ్గరికి చేరినట్టు సమాచారం ఇప్పటికే బీర్ల ధరలను 15% పెంచిన ప్రభుత్వం

# పిల్లల కలలకు రూపాన్ని ఇవ్వండి... జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పిల్లల కలలకు, వారి ఊహాశక్తికి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయి బాలమేళా ముగింపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన భద్రాద్రి జిల్లాలో తీసుకున్న వినూత్న కార్యక్రమమైన బాలమేళ విజయవంతం అవటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల అభ్యసన అభివృద్ధి మెరుగుపడటంలో ఉపాధ్యాయులు అద్భుతమైన కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లాలో తీసుకున్న కార్యక్రమం ఇంత త్వరగా ఫలితాలు ఇవ్వటం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి బాలమేళా ముగింపు ఉత్సవం సందర్భంగా జిల్లాలో పిల్లల అభ్యసన అభివృద్ధి పరంగా చేసిన వివిధ కార్యక్రమాలు నిక్షిప్తం చేస్తూ ప్రదర్శించిన వీడియో అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 23 పాఠశాలలను, అత్యుత్తమ పనితీరు కనబరిచిన పదిమంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఐదుగురు మండల విద్యాశాఖ అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు.అంతేకాక మన జిల్లాలో వినూత్నంగా ప్రవేశపెట్టిన ప్రాథమిక స్థాయి నోటు పుస్తకాల ప్రాజెక్టును విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించిన 15 మంది రిసోర్స్ పర్సన్స్ ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ సైదులు, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తో పాటు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ నుండి నంద, మురళి, కార్తీక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం బొమ్మనపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది. వెంటనే స్పందించిన కలెక్టర్ పిల్లలందరికీ నోటి పుస్తకాలు పెన్నులు బహుమతిగా అందజేశారు.


# శ్రీశ్రీశ్రీ సీతారామ లింగేశ్వరాలయం ఘనంగా మొదటి వార్షికోత్సవం



**గాజువాక, నివాస్ న్యూస్, మార్చి 18**

జీవీఎంసీ 87 వార్డు పరిది లో గల వడ్లపూడి గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ సీతారామ లింగేశ్వరాలయం వడ్లపూడి గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి గాజువాక శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధి బుద్ధి వల్లి కళ్యాణం మరియు సీతారాముల కళ్యాణం మరియు శివపార్వతుల కళ్యాణం మరియు సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహించారు అనంతరం సాయంత్రం హెూమాలు కుంకుమ పూజలు పాలాభిషేకాలు జలాభిషేకాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వార్డు కార్పొరేటర్ బోండా జగన్, ఎస్ఎస్ విజయరామరాజు, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, కన్నంరెడ్డి వాసు, జెర్రిపోతుల ఈశ్వరరావు, ఈర్ల శ్రీరాములు, కన్నంరెడ్డి తాతనాయుడు, కరణం వెంకట్రావు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమరావతి, తిరుపతిల్లోనూ 'లులు మాల్స్'!



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18**

ఏపీలోని విశాఖతో పాటు అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటుకు లులు సంస్థ సానుకూలంగా ఉంది. విశాఖలో లులు మాల్ ప్రతిపాదనకు రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరామని, సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. కాగా విశాఖలో మాల్ ప్రతిపాదనకు ఇటీవల రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమ్మతి తెలియజేసింది.

# పాకాల తూములు,లైనింగ్ మరమ్మతుకు అనుమతులు ఇవ్వాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




నివాస్ న్యూస్ నర్సంపేట/ నర్సంపేట ప్రజల దాహం తీర్చేందుకు డీ ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ మరమ్మతుకు నిధుల మంజూరు చేయాలని, పేదల ఇండ్లపై ఉన్న హై వోల్టేజ్ విద్యుత్ వైర్ల తొలగింపు చేపట్టాలి తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పాకాల సరస్సు నుండి అధికారికంగా 30 వేల ఎకరాలు అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు రబి, ఖరీఫ్ రెండు పంటలు పండుతున్నాయని దాన్లో భాగంగా చివరి ఆయికట్టు వరకు నీరు వెళ్లడానికి కాలువల మరమ్మత్తు చేయాలని, తూముల లీకేజీ ద్వారా ఐదారు వేల ఎకరాలకు ఉపయోగపడే నీరు వృధాగా పోతుందని వాటి మరమ్మత్తుకై నిధులు కేటాయించాలని గతంలో కోరామని ఉప ముఖ్యమంత్రి నుండి ఆమోదం పొందిన ఇంకా పనుల మంజూరు ఇవ్వలేదని వేసవిలో మరమ్మత్తులకు వాతావరణం అనుకూలంగా ఉంటుందని వెంటనే నిధులు మంజూరు చేయాలని, నర్సంపేట పట్టణ దాదాపు 70 వేల మంది ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశంతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు త్రాగునీరు పూర్తి స్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన డీ ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ మరమ్మత్తు ద్వారా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో దాహం తీర్చే అవకాశం ఉందని అట్టి పనులకు సైతం అంచనాలు పంపించామని, పేద ప్రజల ఇండ్లపై నుండి వెళ్తున్న హై వోల్టేజ్ వైర్లు తొలగించేందుకు నిధులు మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కోరినవన్నీ సంబంధిత శాఖ మాత్యులు సంబంధిత అధికారులను సమన్వయపరిచి వెంటనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# భూమి మీదకు వచ్చేస్తున్న సునీతా విలియమ్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18**




అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరుగు ప్రయాణం కొనసాగుతోంది. ఐఎస్ఎస్ నుంచి స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ లోకి వారిద్దరితో పాటు మ రో ఇద్దరు వ్యోమగాములు చేరుకున్నారు. ఈ స్పేస్‌క్రాఫ్ట్ ఇవాళ ఉదయం 10.30 గంటలకు ఐఎస్ఎస్ నుంచి విడిపోయింది.అన్‌డాకింగ్ ప్రక్రియ అనంతరం స్పేస్‌క్రాఫ్ట్ భూమి దిశగా బయలుదేరింది. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 3:30 గంటలకు భూవాతావరణంలోకి అది ప్రవేశిస్తుంది. ఆ వెంటనే ఇంజిన్ల ప్రజ్వలన చేపడతారు. అనంతరం తెల్లవారాజామున 3.27 గంటలకు స్పేస్‌క్రాఫ్ట్ అమెరి కాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లోకి వస్తుంది. వ్యోమగాములను అక్కడి సహాయ బృందాలు బయటకు తీసుకువస్తాయి. అంతరిక్ష కేంద్రం నుంచి వ్యోమనౌక విడిపోయే ప్రక్రియ ముగియడంతో నాసా ప్రత్యక్ష ప్రసారం ఆపేసింది. ప్రస్తుతం ఆడియో ద్వారా మాత్రమే వివరాలు తెలుపుతోంది. బుధవారం తెల్లవారు జాము 2.15 గంటలకు మళ్లీ లైవ్ ప్రారంభం కావచ్చు. ఈ ప్రక్రియలు అన్నీ జరిగే వరకు అన్నీ అనుకూలిం చాల్సి ఉంటుంది. 2024 జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఇన్ని నెలలకు భూమి మీదకు వస్తున్నారు. అంతరిక్ష కేంద్రంలోనే సునీ తా విలియమ్స్ దీపావళి, థాంక్స్ గివింగ్ వంటి వేడుకలను జరుపు కున్నారు. డిసెంబర్‌లో ఐఎస్ఎస్ నుంచే విద్యార్థు లతో ఆమె మాట్లాడారు.

# ఆంధ్రప్రదేశ్ భూమి మరియు పట్టాదార్ పాస్ బుక్స్ చట్టం, 1971 సవరణ బిల్లకు శాసనమండలిలోనూ ఆమోదం

**ఏపీ నివాస్ న్యూస్ మార్చి 18**

ఇక భూ వివాదాలకు సంబంధించి అప్పిలేట్ అధారిటిగా డీఆర్వో స్థానంలో ఆర్డీవో గురువారమే శాసనసభలో సవరణ బిల్లుకు ఆమోదం సోమవారం శాసనమండలిలో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ గతంలోనూ అప్పిలేట్ అధారిటిగా ఆర్డీవోనే ఉండగా 2022లో చట్ట సవరణ చేసి డీఆర్వోను నియమించారు. అయితే డీఆర్వోలకు పనిభారం అధికంగా ఉండడంతో ఆలస్యమౌతున్న అప్పీళ్ల పరిష్కారం ఇప్పటి వరకు పెండింగ్ లో 4 వేలకు పైగా దరఖాస్తులు అప్పీళ్ల పరిష్కారానికి డీఆర్వోలకు ఆరు నెలల సమయం 3 నెలల కాలంలోనే అప్పీళ్లను పరిష్కరించనున్న ఆర్డీవోలు భౌగోళికంగా కూడా ప్రజలకు దగ్గరగా ఉండనున్న ఆర్డీవోలు డీఆర్వోల కన్నా ఆర్డీవోల వద్దకు తక్కువ సంఖ్యలో రానున్న దరఖాస్తులు



రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

# చదువుతోపాటు క్రీడలు ముఖ్యం




నిత్యం సాధన చేయ్యండి పథకాలు సాధించడంలో ప్రధమంగా నిలవండి: ఎంఇఓ ఎల్.లీల మంగళ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గరీబ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సుమారు 8000 రూపాయలు విలువ కలిగిన క్రీడా సామాగ్రి ఎంఇఓ ఎల్.లీల చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు సుజాత నగర్ మండల విధ్యాధికారి ఎల్ లీల ముఖ్యఅతిథిగా విచ్చేసి ల మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.మానసికంగా, శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నవారే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో,ఉన్నత చదువుల్లో క్రీడా రిజర్వేషన్లు కూడా వినియోగించుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి మాట్లాడుతూ.. క్రీడా సామాగ్రి వితరణ దాత నల్గొండ లయన్స్ డిస్టిక్ చైర్ పర్సన్.లయన్ మదన్ మోహన్ రావు ఉమ్మడి నల్గొండ,మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కు క్రీడా సామాగ్రిని వితరణగా అందించారని అన్నారు జహంగీర్ షరీఫ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.లీల, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి, లయన్స్ క్లబ్ సభ్యులు బిక్కులాల్,వెంకట్రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కామిసెట్టి ప్రసాద్,జహంగీర్ షరీఫ్, భావ్ సింగ్,వాణి,పద్మావతి , చంద్రావతి,నరేష్,సఫియా బేగం,భీముడు,వాణి,స్వప్న లు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తంగళ్ళపల్లి : పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పరిష్కారంలో పోలీసులు అలసత్వం వహించవద్దని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.మంగళవారం తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ని సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు.

# ఏపీలో ఆయుష్ వైద్యుల రిజిస్ట్రేషన్లకు ప్రత్యేక మండళ్లు



**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 18**

ఏపీలో ఆయుర్వేద, హోమియో, యునాని వైద్యుల రిజిస్ట్రేషన్లకు ప్రత్యేక మండళ్ల ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వైద్యుల రిజిస్ట్రేషన్ చట్టాని(1956)కి సంబంధించి మంత్రి సత్యకుమార్ ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు ఆమోదం తెలిపినట్లు ఉపసభాపతి వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం..ఆయుర్వేద, హోమియో,యునాని వైద్యులకు ఒకే బోర్డు ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. తాజా సవరణతో రిజిస్ట్రేషన్ల కోసం విడివిడిగా మండళ్లు ఏర్పాటు చేస్తారు.

# నేటి నుంచి ఎమ్మెల్యే ఎమ్మెల్సీల ఆటల పోటీలు ప్రారంభం



**విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 18**

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేటి నుంచి మూడు రోజులపాటు ఎమ్మెల్యే ఎమ్మెల్సీల క్రీడా పోటీలు జరగనున్నాయి, ఈ మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు అనిత, నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... శాప్ చైర్మన్ రవి నాయుడు సమన్వయంతో ఈ స్పోర్ట్స్ ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రీడల పోటీల్లో పాల్గొనేం దుకు 70 శాతం మంది ఎమ్మెల్యేలు తమ పేర్లను నమోదు చేయించుకున్నా రని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఇక సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ సాయంత్రం ఢిల్లీ వెళుతుండడంతో, వారు రేపు గానీ, ఎల్లుండి గానీ ఈ క్రీడల పోటీలకు హాజరుకానున్నారు. సీఎం చంద్రబాబు విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తారు. కాగా, ఆటల పోటీల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, త్రోబాల్, టెన్నికాయిట్ క్రీడాంశాలతో పాటు అథ్లెటిక్స్ కూడా నిర్వహించనున్నారు. మొత్తం 13 రకాల క్రీడల్లో పోటీలు జరగనున్నాయి. 175 మంది ఎమ్మెల్యేల్లో 140 మంది... 58 మంది ఎమ్మెల్సీల్లో 13 మంది ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.

# పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్ పై వాయిదా?



**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 18**

పోసాని కృష్ణ మురళి సీఐడీ విచారణ ఈరోజు ముగిసింది. చంద్రబాబు అధికారం కోసం అమిత్ షా కాళ్లు పట్టుకున్నారంటూ ఒక ఫోటోను తయారు చేసి దాన్ని మీడియా సమావే శంలో పెట్టి.. ఏపీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు పోసాని. దీనిపై గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన తెలుగు యువత నేత వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ప్రస్తుతం పోసాని రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీంతో పోసానిని కస్టడీలోకి తీసుకున్న సీఐడీ అధికారులు ఆ ఫోటోను ఎవరు తయారు చేశారు.. ఫోటో ఎక్కడి నుంచి వచ్చింది.. పోసానినే ఫోటో తయారు చేసి మీడియా సమావేశం పెట్టారా? లేక మరెవరైనా ఫోటో తయారు చేసి సమావేశం పెట్టమని ఆదేశించారా? అనే కోణంలో కస్టడీలో సీఐడీ అధికారులు పోసానిని ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. విచారణ తర్వాత జీజీహెచ్‌లో పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా జైలుకు తరలించారు అయితే పోసానిని మరోసారి కస్టడీ విచారణకు తీసుకోవాలని సీఐడీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పోసాని బెయిల్ పిటిషన్ బుధవారానికి కోర్టు వాయిదా వేసింది. పోసాని కృష్ణమురళిని కస్టడీకి అనుమతిస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది

# కన్నబిడ్డల్ని కాలువలో పడేసిన కసాయి తండ్రి



**కోనసీమ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 18**

కాకినాడలో ఓ తండ్రి తన ఇద్దరు పిల్లలను చంపేసిన ఘటన మరువకముందే కొనసీమ జిల్లా నెలపర్తి పాడు,లో మరో దారుణం జరిగింది. గణపతినగర్ లాకుల వద్ద ఇద్దరు పిల్లలను కాలువలో పడేసి తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన పిల్లిరాజు తన ఇద్దరు పిల్లలను స్కూటీపై తీసుకువచ్చి లాకుల వద్ద కాలువలోకి నెట్టేసాడు. అయితే కాలువలో ఈత కొట్టుకుని పదేళ్ల బాబు ప్రాణాలతో బయటపడ్డాడు. ఆరేళ్ల బాలిక మృత దేహం లభ్యం కాగా.తండ్రి మృత దేహం కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా తండ్రి పిల్లి రాజు మృతి చెందా డా.?. లేదా..? పిల్లలను కాలువలో పడేసి వెళ్లిపో యాడా?అనే కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు.

# ఫొటో సెషన్ ముగించుకుని పవన్ లోపలికి వెళ్తుండగా ఆసక్తికర సన్నివేశం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18**

పవన్ కల్యాణ్ కు ఎదురొచ్చిన బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎమ్మెల్సీలు. బాగున్నారా అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను పలకరించిన బొత్స. పరస్పరం కరచాలనం చేసుకున్న పవన్ కల్యాణ్, బొత్స సత్యనారాయణ.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 18**

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు, ఎమ్మెల్యేలు.

# ప్రధాని మోదీని కలిసిన ఇళయరాజా



**డిల్లి హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18**

ప్రధాని నరేంద్ర మోదీ ని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా మర్యాదపూర్వకంగా కలిశారు. సంబంధిత ఫొటోలను మ్యూజిక్ డైరెక్టర్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. మోదీజీతో ఎప్పటికీ మర్చిపోలేని సమావేశమిది అని పేర్కొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** దుబ్బాక : ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వినోద్ అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం హబ్సిపూర్ లో మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు వండాలని, క్వాలిటీతో కూడిన కిరాణా సరుకులు, కూరగాయలనే కొనుగోలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు ఉన్నారు.

# కేటీఆర్ ఆత్మహత్యలు ఆపకుండా అందాల పోటీలా. పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ సర్కార్ పాలన కేటీఆర్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18**

ఆటో డ్రైవర్లు, అన్నదాతల ఆత్మహత్యలతో రాష్ట్రం అల్లాడుతుంటే 250 కోట్లతో అందాల పోటీలా కాంగ్రెస్ పాలనలో రైజింగ్ కాదు.. తెలంగాణ డౌన్ ఫాలింగ్! బంగారం లాంటి రాష్ట్రాన్ని రేవంత్ కుప్పకూల్చిండు క్యాన్సర్‌తో పోల్చి తెలంగాణను నాశనం చేసిండు రాష్ట్ర ఆదాయం రూ.71 వేల కోట్లు తగ్గిందని ఒప్పుకొని ముఖ్యమంత్రే అప్రూవర్‌గా మారిండు డబ్బుల్లేవంటూనే అందాల పోటీలకు 250 కోట్లా? రేవంత్ దాటిన రేఖలపై మేమూ మాట్లాడగలం మేం నోరిప్పితే ఆయనకు ఇంట్లో అన్నం పెట్టరు! తనదాకా వస్తే నీతిసూత్రాలు. నైతిక విలువలా? కేసీఆర్‌పై ద్వేషంతో రైతులపై పగ సాధిస్తున్న సీఎం ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీకి 40 సార్లు కాకుంటే 400 సార్లు పోయి మోదీ, రాహుల్‌గాంధీ కాళ్లు పట్టుకున్నా మాకు అభ్యంతరం లేదు

మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పలు చెప్తుంటే మరి ఆదాయం ఎట్ల తగ్గింది? బంగారం లాంటి రాష్ట్రాన్ని అప్పజెప్తే, క్యాన్సర్ అంటూ మాట్లాడి రేవంత్ సర్వనాశనం చేసిండు. ఏ రంగాల్లో వృద్ధి పెరిగిందో ఈ బడ్జెట్‌లో చెప్పాలె. రాష్ట్రానికి రూ.71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని చెప్పి బడ్జెట్‌కు ముందే రేవంత్ తన నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారిండు.

కేటీఆర్

ఓ వైపు రైతులు, ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలతో అల్లాడుతున్న రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించటం సిగ్గుచేటు. ఆ అందాల పోటీలతో ఊరూరా బ్యూటీపార్లర్లు ఏమైనా పెడుతరా? వాటి వల్ల ఎవరికి లాభమో సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలె. రాష్ట్రం తీవ్ర కరెంట్, వ్యవసాయ సంక్షోభంలో చికుకుంటే.. సర్కారు ఫోకస్ మొత్తం అందాల పోటీల మీద పెట్టడం విషాదకరం.

కేటీఆర్

రైజింగ్ తెలంగాణ అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వంలో రూ.71 వేల కోట్ల ఆదాయం ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 'తెలంగాణ రైజింగ్ అంటూనే ఈ తగ్గింపు ఏమిటి? ఇది ముమ్మాటికీ తెలంగాణ ఫాలింగ్. ఇంతకంటే రాష్ట్రానికి ఘోరమైన అవమానం ఇంకోటి ఉండదు' అని ధ్వజమెత్తారు. బంగారం లాంటి తెలంగాణను క్యాన్సర్‌తో పోలుస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం అసెంబ్లీ లాబీలో కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రేవంత్ అనుసరిస్తున్న తీరును, చేస్తున్న పాలనను తూర్పారబట్టారు. రాష్ట్ర ఆదాయం రూ.71 వేల కోట్లు తగ్గినట్టు సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పగా చెప్తుంటే మరి ఈ అదాయం ఎలా తగ్గిందని ప్రశ్నించారు. బడ్జెట్ కన్నా ముందే రేవంత్‌రెడ్డి నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిందని తన ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని ముఖ్యమంత్రే ఒప్పుకొన్నారని ఉదహరించారు. సీఎం రేవంత్‌కు నిర్మించటం చేతకాదని, కూలగొట్టడమే తెలుసని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే తెలివి సీఎంకు లేదని దెప్పిపొడిచారు. 'గాల్లో మేడలు కట్టడం లేదు. మేము వాస్తవిక బడ్జెట్ పెడ్తున్నమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార గొప్పగా చెప్పిండ్రు. కానీ, జరుగుతున్నదేమిటి?' అని ప్రశ్నించారు. అసెంబ్లీలో విలువలు అని చిలక పలుకులు మాట్లాడిన రేవంత్.. స్టేషన్ ఘన్‌పూర్‌లో బజారు భాష మాట్లాడిండు. మాకు అంతకన్నా దిగజారుడు భాష తెలుసు. మేము తలుచుకుంటే రేవంత్ బట్టలు విప్పగలం. రేవంత్ దాటిన రేఖలు.తారలు.వాణీల గురించి మాట్లాడగలం. మేము నోరు విప్పితే రేవంత్‌కు ఇంట్లో అన్నం కూడా పెట్టరు. మేమూ సాగర్ సొసైటీ, మైహోం భుజా వ్యవహారాల గురించి మాట్లాడగలం. ఇంకా ఎకువ మాట్లాడితే ఫొటోలు కూడా బయట పెడుతం. రేవంత్ సెల్ఫ్ డ్రైవింగ్ కథలు, ప్రైవేట్ కార్ల వివరాలన్నీ చెప్తం. -కేటీఆర్

రాష్ట్రం అప్పులపాలైందని చెప్పి అందాల పోటీలా?

రైతు ఆత్మహత్యలతో రాష్ట్రం అల్లాడుతుంటే అందాలాపోటీలా? అని కేటీఆర్ నిలదీశారు. ప్రపంచ సుందరి పోటీలు హైదరాబాద్‌లో పెట్టడం వల్ల రాష్ట్రానికి కలిగే లాభం ఏమిటని ప్రశ్నించారు. 'రాష్ట్రం అప్పులపాలైందని చెప్పి, అందాల పోటీలు పెడతారా? మింగ మెతుకు లేదు. మీసాలకు సంపెంగ నూనె అన్నట్టు ఉన్నది అందాల పోటీల కథ' అని ఎద్దేవా చేశారు. రూ.46 కోట్లతో ఫార్ములా ఈ-రేసుతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని చెప్పినా వినకుండా అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ ఇప్పుడు రూ.250 కోట్లతో అందాల పోటీలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఫార్ములా ఈ-రేస్ వల్ల రాష్ట్రానికి జరిగిన లాభం గురించి తాను వివరించానని చెప్పారు. ఫార్ములా ఈ-రేస్ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయటం వల్ల రాష్ట్రానికి రూ.46 కోట్లు నష్టం జరిగిందని, అందుకు రేవంత్ కారణమని ధ్వజమెత్తారు. ఒప్పందం రద్దుతో రాష్ట్ర ఖజానాకు నష్టమని తెలిసినా కావాలనే రేవంత్ రద్దు చేశారని విమర్శించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామని, ఫార్ములా ఈ రేసు రద్దుపై విచారణ చేపడతామని వెల్లడించారు. అందాల పోటీలకు పెట్టే సొమ్ముతో బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవచ్చని, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీనైనా నిలబెట్టుకోవచ్చని సూచించారు.

ఈ రోజు గుర్తొచ్చిందా రేవంత్

రేవంత్ ఇప్పుడు నీతి సూత్రాలు మాట్లాడుతున్నారని, విషయం తనదాకా వస్తేగాని తెలియదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, కుటుంబ సంబంధాలు, పరువు, ప్రతిష్ట వంటి భారీ డైలాగులు కొడుతున్న రేవంత్‌రెడ్డి గతంలో చేసిందేమిటో చెప్పాలని నిలదీశారు. 'రేవంత్‌కు ఈ రోజు కుటుంబం గుర్తుకొచ్చిందా? మరి మాకు సంబంధాలు అంటగట్టినప్పుడు.. మా పిల్లలను రాజకీయాల్లోకి లాగి నానా మాటలు అన్నప్పుడు ఆ విలువలు గుర్తుకు రాలేదా?' అని ప్రశ్నించారు.

కేసీఆర్‌పై ద్వేషంతోనే కాళేశ్వరం బంద్

కేసీఆర్ మీద ఉన్న కోపంతో కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టి పంటలను ఎండబెట్టడం వల్లే ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం నుంచి కాంట్రిబ్యూషన్ తగ్గిందని కేటీఆర్ చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని వివరించారు. పట్టణాలు, గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి దిగజారడానికి కారణం పూర్తిగా రేవంత్‌రెడ్డేనని విమర్శించారు. బడ్జెట్‌లో కోతతో ఈ నిజం కాబోతున్నదని చెప్పారు. కేసీఆర్‌పై ద్వేషంతో వ్యవసాయాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఏడాది నుంచీ రేవంత్ చేసిందంతా నెగటివ్ పాలిటిక్స్, అక్రమ నిర్బంధాలు, తెలంగాణకు కాన్సర్ అంటూ రాష్ట్ర పరువు తగ్గించడం వంటి అడ్డమైన మాటల వల్లే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది' అని వాపోయారు.

పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సీఎం అయిన తొలి ఏడాదిలోనే అన్ని రంగాల్లో ఫెయిల్ అయిండని తన మాటలతోనే తేలిపోయిందని ఎద్దేవాచేశారు. ఎలాంటి ఆర్థిక మాంద్యం లేకుండానే, కొవిడ్ వంటి సంక్షోభం లేకుండానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంతో బీఆర్ఎస్ నిత్యం తగువు పెట్టుకోవటం వల్ల రాష్ట్రానికి ప్రయోజనాలు దక్కకుండా పోయాయని చెప్పిన రేవంత్‌రెడ్డి, ఇవ్వాళ కేంద్రంతో మంచిగా ఉండి తెలంగాణకు అదనంగా తెచ్చిందేమిటని నిలదీశారు.

సమైక్యాంధ్ర నేతల ఆరోపణలను నిజం చేస్తున్న రేవంత్

తెలంగాణ ప్రజలు విచక్షణతో యోచించి తమకు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, ఫలితంగా కేసీఆర్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారని కేటీఆర్ పేర్కొన్నారు. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆగమైతది. వీళ్లకు ఉద్యమాలు చేయటం తప్ప పరిపాలించటం చేతకాదు. వారికి నాయకత్వ లక్షణాలు లేవు' అని నాడు సమైక్యాంధ్రనేతలు పేర్కొన్నట్టే రేవంత్‌రెడ్డి నిరూపిస్తున్నారని విమర్శించారు. ఒకవేళ 2014లో రేవంత్‌రెడ్డే అధికారాన్ని చేపట్టి ఉంటే తెలంగాణను విఫల రాష్ట్రంగా చేసేవాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలన చూస్తుంటే సమైక్యాంధ్ర పాలకుల ఆరోపణలను నిజం చేస్తున్నాడనే ఆందోళన కలుగుతున్నదని వాపోయారు.

రేవంత్‌కు ఈ రోజు కుటుంబం గుర్తుకొచ్చిందా? మాపై దారుణంగా, అసహ్యంగా మాట్లాడారు. ఆయనకు కుటుంబాలు, ఫ్యామిలీలు లేవా? అని రేవంత్ ఇప్పుడు మాట్లాడుతున్నడు. మరి మాకు సంబంధాలు అంటగట్టినప్పుడు.. మా పిల్లలను రాజకీయాల్లోకి లాగి నానా మాటలు అన్నప్పుడు ఆ విలువలు గుర్తుకు రాలేదా? కేటీఆర్

గాసిప్స్ మీదున్న దృష్టి గవర్నెన్స్ మీదేది?

సీఎం రేవంత్‌రెడ్డికి గాసిప్స్ మీదున్న దృష్టి గవర్నెన్స్ మీద లేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ ముఠా టీడీఆర్ సాం చేయబోతున్నదని చెప్పారు. తాను చెప్పేది నిజమో కాదో రేవంతే చెప్పాలని డిమాండ్ చేశారు. ఓవర్సీస్ సాలర్ షిప్‌ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అసెంబ్లీలో ఎండగట్టారని పేర్కొన్నారు. విదేశాల్లో చదువుకోడానికి వెళ్లిన 7 వేల మందికి పైగా తెలంగాణ బిడ్డలు ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి బాధలను తాము అసెంబ్లీ దృష్టికి తెచ్చామని వివరించారు.

జర్నలిస్టులకు ఇచ్చే గౌరవం ఇదేనా?

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తనకు అవకాశం ఉన్నప్పుడు ఒకరకంగా, లేనప్పుడు మరోరకంగా జర్నలిస్టుల పట్ల వ్యవహరించటం రేవంత్‌కు అలవాటైందని తేలిపోయిందన్నారు. నాడు యూట్యూబర్లంతా రేవంత్‌కు జర్నలిస్టులుగా కనిపించి ఈ రోజు ఎందుకు జర్నలిస్టులు కాకుండా పోయారని ప్రశ్నించారు. జర్నలిస్టులను జర్నలిస్టులే కాదని వారి పట్ల అమర్యాదగా రేవంత్ ప్రదర్శిస్తున్న తీరును ఖండించారు.

రాహుల్ ఇప్పుడెందుకు సెంట్రల్ వర్సిటీకి రాడు?

భూములు అమ్మకూడదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారని, గతంలో ఇదే వర్సిటీకి అనేకసార్లు వచ్చిపోయిన రాహుల్‌గాంధీ ఇప్పుడెందుకు రారని కేటీఆర్ ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకంపై రాహుల్ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీతో రహస్యభేటీని ఖండించలేదెందుకు?

సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ నేతలతో రహస్యభేటీ అయ్యారని, స్వయంగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ బహిరంగంగా చెప్పినా దీనిపై రేవంత్ ఎందుకు స్పందించలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీతో రేవంత్‌కు ఉన్న సంబంధాలు, భవిష్యత్తు బంధాలపై అందరికీ స్పష్టత ఉన్నదని చెప్పారు. ఆ భేటీపై ఇటు రేవంత్, అటు బీజేపీ నేతలు ఎందుకు స్పందించటం లేదని నిలదీశారు.

అభినవ గాడ్సే సీఎం రేవంత్

సీఎం రేవంత్‌ని అభినవగాడ్సేగా కేటీఆర్ అభివర్ణించారు. రేవంత్‌లో జాతిపిత మహాత్మాగాంధీని చంపిన గాడ్సే మూలాలున్నాయని విమర్శించారు. తెలంగాణ జాతిపితలాంటి కేసీఆర్ మీద రేవంత్ చిల్లరమల్లర మాటలకు మూలం అదేనని పేర్కొన్నారు.

# ఉత్తమ సముదాయ హెచ్‌ఎంగా వీరేశ్వరరావు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : జిల్లా స్థాయిలో విద్యాశాఖ నుండి అశ్వారావుపేట కు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు ముగ్గురికి గుర్తింపు లభించింది.బాల మేళా ముగింపు పురస్కరించుకుని జిల్లా కేంద్రం అయిన కొత్తగూడెం టీచర్ ట్రైనింగ్ సెంటర్ లో మంగళవారం జరిగిన అభినందన సభలో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా వీరు ప్రశంసా పత్రం అందుకుని శాలువాతో సన్మానం పొందారు. బాల మేళా లో లింగంగా పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ముందుగా ప్రతీ పాఠశాలల్లో నూ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాంప్లెక్స్ కు ఎంపిక చేసారు.ప్రతీ కాంప్లెక్స్ లో ఉన్నతి ప్రదర్శించిన విద్యార్థులను మండల స్థాయి కి ఎంపిక చేసారు.మండల స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా స్థాయి కి ప్రమోట్ చేసారు. ఈ బాల మేళా ముగింపు సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను గుర్తించారు.

## హైదరాబాద్‌లో బంగారం ధర ఫస్ట్ టైం ఎంతకు పోయిందంటే.




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

హైదరాబాద్ బంగారం ధరలు ఇవాళ(మంగళవారం) 90 వేల మార్క్?ను చేరుకున్నాయి. హైదరాబాద్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 440 రూపాయలు పెరిగి 90 వేలకు చేరింది. హైదరాబాద్?లో సోమవారం 24 క్యారెట్ల బంగారం 89 వేల 560 రూపాయలు పలికింది. ఇవాళ మరో 440 రూపాయలు పెరగడంతో 90 వేల రౌండ్ ఫిగర్?ను చేరింది. 22 క్యారెట్ల బంగారం కూడా 400 రూపాయలు పెరిగి 82 వేల 100 నుంచి 82 వేల 500 రూపాయలకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధరలు 90 వేల 150 రూపాయలకు పెరిగింది. అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చాక యూఎస్టారిఫ్?లపై అనిశ్చితి కారణంగా నెలకొంది. దీంతో.. బంగారానికి డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఇక.. వెండి ధరల విషయానికొస్తే.. కిలో వెండి ధరపై మంగళవారం 11 వందలు పెరిగింది. దీంతో హైదరాబాద్?లో కిలో వెండి ధర లక్షా 13 వేలకు చేరింది. ఇదిలా ఉండగా బంగారం ధరలు పెరగడానికి కారణాలు లేకపోలేదు. గ్లోబల్ఎకానమీలో ఒడిదుడుకుల కారణంగా సెంట్రల్బ్యాంకులు కూడా భారీగా బంగారం కొంటున్నాయి. దేశీయంగా పెళ్లిళ్ల సీజన్, పండుగల కోసం గోల్డ్ కొనుగోళ్లకు డిమాండ్ పెరడం, ఇన్ ఫ్లేషన్స్ పెరగడం వంటి కారణాలతో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ అధికమవటంతో.. అంతర్జాతీయ కమోడిటీస్ మార్కెట్లో వీటి ధరలు మరింత ఎగబాకాయని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న క్రూడాయిల్, నిత్యావసర ధరలతో పాటు బంగారం ధరలు కూడా ప్రస్తుతం బాటలో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్?లో అనిశ్చిత పరిస్థితులు ఎప్పుడూ బంగారానికి డిమాండ్ పెంచేస్తుంటాయి. బంగారం ధరలు ఈ రేంజ్ లో పెరుగుతుండటం వల్ల నగల వ్యాపారుల (గోల్డ్ జ్యువెలర్లు) ఆదాయం పెరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాల్యూమ్ పరంగా గ్రోత్ ఉండకపోయినప్పటికీ, గోల్డ్ ధరలు పెరగడంతో రెవెన్యూ వృద్ధి చెందే అవకాశం ఉంది. గోల్డ్ ధరలు భారీగా పెరగడం, కొత్త స్టోర్లను ఏర్పాటు చేస్తుండడంతో జ్యువెలరీ రిటైలర్ల వర్కింగ్ క్యాపిటల్ ఖర్చులు కూడా పెరగనున్నాయి. కాగా, దేశంలో బంగారు నగలు అమ్ముతున్నవారిలో ఆర్గనైజ్డ్ సెక్టార్ వాటా మూడో వంతు మాత్రమే ఉంది. మెజారిటీ వాటా అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్?లోనే ఉంది.

## మళ్లీ కరోనా కలకలం కోల్‌కతా మహిళకు హెచ్‌కేయూ1 పాజిటివ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 18

కోల్‌కతా కోల్‌కతాలోని ఓ మహిళ అత్యంత అరుదైన 'హ్యూమన్ కరోనా వైరస్' (హెచ్‌కేయూ1) బారినపడ్డారన్న సంగతి తాజాగా వెలుగులోకి వచ్చింది. కోల్‌కతాలో చికిత్స పొందుతున్న ఆమెను ఐసోలేషన్ ఉంచినట్టు వైద్యులు తెలిపారు. 45 ఏండ్ల మహిళ గత 15 రోజులుగా జలుబు, జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారని, దక్షిణ కోల్‌కతాలోని ఓ ప్రైవేట్ దవాఖానలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని తెలిసింది. హెచ్‌కేయూ1 సాధారణంగా తేలికపాటి శ్వాసకోశ వ్యాధులతో ముడిపడి ఉంటుందని, ఇది మహమ్మారిగా మారే అవకాశం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. హెచ్‌కేయూ1..అనేది కరోనా వైరస్‌లోని 'బీటా కరోనా వైరస్ హాంకానెన్స్' రకానికి చెందినదని, ఈ వైరస్‌కు ప్రత్యేక చికిత్స, వ్యాక్సిన్ గానీ లేదు.

ఫిట్ ఇండియా ఐకాన్‌గా ఆయుష్మాన్ ఖురానా

న్యూఢిల్లీ: నటుడు ఆయుష్మాన్ ఖురానాను ఫిట్ ఇండియా ప్రచారకర్త(ఐకాన్)గా కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సోమవారం ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఫిట్ ఇండియా ప్రారంభోత్సవంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ప్రజలు తమ దేహ దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించేలా చేసే ఫిట్ ఇండియా ఉద్యమంలో 40 ఏండ్ల ఖురానా భాగస్వాములయ్యారని క్రీడల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రోజువారీ కార్యక్రమాల్లో శారీరక వ్యాయామాన్ని భాగం చేస్తూ ఫిట్‌నెస్ పెంచుకొనే విషయాన్ని ప్రచారం చేయాలనేదిఈఉద్యమ లక్ష్యం.

## బుల్లి రాజు డిమాండ్ రోజుకి లక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

బుడ్డోడే కానీ డైలాగ్ డెలివరీ, కామెడీ టైమింగ్ లో ఎవర్నీ తీసిపోడు. 'సంక్రాంతికి వస్తున్నాం' పెద్ద హిట్ అయ్యింది. దాంతో పాటు బుల్లి రాజుకీ అవకాశాలు వరుస కడుతున్నాయి. 'సంక్రాంతికి వస్తున్నాం' రిలీజ్ అయ్యాక ఇప్పటి వరకూ దాదాపు 20 ఆఫర్లు వచ్చాయట. కానీ.. బుల్లి రాజు దేనికీ కమిట్ అవ్వడం లేదు. ఒకవేళ అయినా, రోజుకు రూ.లక్ష పారితోషికం అడుగుతున్నాడట. నిర్మాతలు కూడా అడిగినంత ఇవ్వడానికి రెడీనే అంటున్నారు. తాజాగా అనిల్ రావిపూడి మరో సినిమాలో ఈ బుల్లి రాజుని లాక్ చేసినట్టు తెలుస్తోంది. చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకొంటున్న సంగతి తెలిసిందే. ఇందులో కూడా బుల్లిరాజుకు ఓ మంచి పాత్ర పడిందని తెలుస్తోంది. కథానాయికగా మృణాల్ ఠాకూర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. అంజలి ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టు సమాచారం. అయితే చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయడం లేదు. జూన్ లేదా జూలైలో చిత్రీకరణ మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఆల్రెడీ ఓ ట్యూన్ రెడీ అయ్యిందని, ఈ పాటని రమణ గోగుల పాడబోతున్నారని తెలుస్తోంది.


## ఎల్లుండి నుంచి తెలంగాణలో భారీ వర్షాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

ఎండలు దంచికొడుతున్న వేళ తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. మార్చి 21 నుంచి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 21, 22 తేదీల్లో ఆయా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడనున్నాయి. దీంతో ఎండల ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం దొరకనుంది. మరోవైపు తెలంగాణలో రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల,ఆదిలాబాద్,జగిత్యాల జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉండనుందని సూచించారు. 2024 వేసవితో పోల్చితే ఈ సారి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. సాధారణం కంటే 3.3 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటింది. ఎండలు, వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం సమయాల్లో అవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని అంటున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత మరీ అధికంగా ఉంది. రానున్న వారం – పది రోజుల్లో మాత్రం కొద్దిగా భిన్నమైన వాతావరణం ఉండనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన మంచు లక్ష్మిపై కేసు నమోదుకు పోలీసుల రంగం సిద్ధం.



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తూ మంచు లక్ష్మి ప్రచారం..

## చాపకింద నీరులా విస్తరిస్తున్న బెట్టింగ్ మాఫియా

### బెట్టింగ్ ప్రమోట్ చేస్తున్న కానిస్టేబుల్!




హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 18

బెట్టింగ్ పై సజ్జనార్ ప్రత్యేక దృష్టి బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన కానిస్టేబుల్ కిరణ్ యూనిఫాంలో ప్రమోట్ చేసిన కానిస్టేబుల్ కిరణ్‌గౌడ్ కిరణ్‌గౌడ్ టెలిగ్రామ్ చానెల్‌లో బెట్టింగ్ టిప్స్ హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్‌గౌడ్ కిరణ్‌గౌడ్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేసు కిరణ్‌గౌడ్ పాత్రపకొనసాగుతున్న దర్యాప్తు

## పశువులు పట్టివేత..




నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : అక్రమంగా మూగజీవాలను కబేళాకు తరలిస్తుండగా సోమవారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై టీ యయాతి రాజు కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా అలమంద సంత మార్కెట్లో కొనుగోలు చేసి ఏలాంటి అనుమతులు లేకుండానే 8 ఆవులు, 4 ఎద్దులను వ్యాన్ లో హైదారాబాద్ లోని కబేళా కు తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి స్థానిక రింగ్ రోడ్ వద్ద పట్టుకోని పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో వ్యాన్ ను సీజ్ చేసి, మూగజీవాలను పాల్వంచ లోని గోశాల కు తరలించారు. మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వ్యాన్ యజమాని, డ్రైవరు ఓర్సు శ్రీను, క్లీనర్ అల్లపు వెంకటేష్, దళారీ మానేపాటి ఎల్లయ్య అనే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాదిగ దండోరా - సమానత్వ విప్లవ జ్వాల

### చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 18

ఓ పోరాట మూర్తీ!
నీ నినాదం సమానత్వ మంగళహారతి!
నీ దీక్షగంగ సెగల మదిలి,
అణగారిన అక్షరాలకు దీప్తి!
నీవు వేసిన అడుగుల తడిమి,
నిరీక్షణ భూభాగమై నిలిచె!
నీ పట్టుదల వాగ్దానం,
నూతన యుగం నినదించె!
సమాజపు అగాధం తొలగించె,
నీ ఆశయం సమాన హక్కు!
సముద్రపు అల్లకల్లోలం జయించి,
సత్య బాట వీరుడవు!
ఆత్మగౌరవానికి తలపాగా
అధికారి మెట్లెక్కిన నీడలో,
వంచన రహిత సమాజం నీ కల!
మూడు దశాబ్దాల శ్రమాగ్ని,
మాదిగ గుండెతనం నీ త్యాగం!
నీ నినాదం గగన విస్ఫోటం,
నీ దీక్షే చరిత్ర గ్రంథం!
నీ ప్రతి అడుగు మాదిగ ధ్వని,
నీ పోరాటం యుగాంతం!
ఓ మందకృష్ణా!
నీ శ్రమ మాది సౌభాగ్యం,
నీ జీవితం ఉద్యమ అక్షరం!
భారత గగనాన జెండా ఎగురవేసి,
మాదిగల గౌరవం తిరుగుబాటు మ్రోగించె!
మాదిగ గుండె చప్పుడు
పరుగెత్తిన కాలమే నేడు సాక్షి,
పరుల పరువు నిలిపిన వీరుడివి!
నీవు నడిపిన దీక్షాగ్ని,
నిన్ను నిలిపిన చరిత్ర కాంతి!
వెనుకబడిన వర్గం కన్నీటి పాదాలు,
నీ నడకే దారి!
నీ నినాదం మాదిగ గుండె చప్పుడై,
నూతన సంకల్పం నాటిన దీప్తి!
మాదిగ దండోరా – మార్పుకి మేటి రథం!
నీ త్యాగం సమానత్వపు సంచలనం,
నీ గతి నూతన యుగ ధ్వని!
నీ నామం దేశ చరిత్రలో,
నీ పోరాటం సత్య నిధానం!
జయహో మందకృష్ణ మాదిగ!
నీ పోరాటం మాదిగల స్వరూపం!
నీ ఆశయం నిత్య దీప్తి!
నీ నామం శిలాఫలకమై నిలిచె!
జయహో మందకృష్ణ మాదిగ!
మాదిగల గర్వ గాథ నీకు నివాళి!
శక్తివంతమైన ఆధునిక ఉద్యమ కీర్తి
"నీ ఊహలు నిప్పుల దీప్తి, నీ ఆశయం సత్యరేఖ"
సమాజ మార్పుకు, మాదిగల సమానత్వ పోరాటానికి
శాశ్వత ప్రతిబింబం మందకృష్ణ మాదిగ!

## కలెక్టర్ గెజిట్ ప్రకారమే డైలీ వేజ్ వర్కర్ లకు వేతనాలు చెల్లించాలి



అశ్వారావుపేట : డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే జీతం ఇవ్వాలని,ఎస్టీ వో లో బిల్లులు పాస్ చేయించాలని,ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించండి అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు మంగళవారం సీఐటీయూ ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ వినతి పత్రం అందజేసారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాల బిల్లులను ప్రభుత్వంతో మాట్లాడి ఆమోదింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అశ్వారావుపేట మండల పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం జీవో 64 అమలు చేయాలని,గిరిజన కార్మికుల పొట్ట కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఆరు నెలలుగా జీతాలు చెల్లించకుండా గిరిజన కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ఎస్టీ కమిషన్ సభ్యున్ని సీఐటీయూ కోరింది. ఎక్కడైనా వేతనాలు పెంచుతారు కానీ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ సంక్షేమ శాఖ అధికారులు గిరిజన కార్మికుల వేతనాలు తగ్గిస్తున్నారని ఆ సంఘం నాయకులు ఎస్టీ కమిషన్ సభ్యుని దృష్టికి తెచ్చింది. సమస్యపై స్పందించిన ఎస్టీ కమిషన్ సభ్యులు అక్కడే ఉన్న ఐటీడీఏ పీవో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ లను ఈ సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన కార్మికుల వేతనాలు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం తోటి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారుల తోటి మాట్లాడి పరిష్కారం చేయాలని ఐటీడీఏ పిఓ కు చెప్పారు. 17 వ తేదీ నుంచి డైలీ వేజ్ వర్కర్ల సమ్మె చేస్తున్నారని వారి సమ్మెను పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు త్వరలోనే సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ డిడి నాయకులకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం డైలీ వర్కర్ల వేతనాలు ఎస్ టి ఓ లో బిల్లు పాస్ అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ ఈ కార్యక్రమంలో నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ నాయకులు నాగరత్నం సీత,రాము తదితరులు పాల్గొన్నారు.

## పదో రోజుకు చేరిన పరీక్షలు..

అశ్వారావుపేట : ఈ నెల 5 వ తేది ప్రారంభం అయిన పరీక్షలు మంగళవారం నాటికి పదో రోజుకు చేరాయి. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ముస్లిం మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల, వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల ల్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో ఈ మూడూ కళాశాలతో పాటు దమ్మపేట మండలంలోని మందలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల, దమ్మపేటలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల, అంకంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో, ఆరు కళాశాలలు నుండి ద్వితీయ సంవత్సరం భౌతికశాస్త్రం, ఎకనామిక్స్, వృత్తి విద్యా కోర్సుల పరీక్షలకు 793 మంది హజరు కావాల్సి ఉండగా 779 మంది హాజరు అయ్యారు. 14 మంది పరీక్షలకు దుమ్మా కొట్టారు. ఆయా పరీక్షల కేంద్రాలకు సీఎస్ (చీఫ్ సూపరింటెండెంట్), డీఓ(డిపార్ట్ మెంట్ ఆఫీసర్) ,కస్టోడియన్ లుగా అల్లు అనిత, జెడ్.ఉషా రత్నం, కే.రవీంద్రబాబు, ఎం.ఝాన్సీ లక్ష్మి, బి.సంగీత, బి.కుమారస్వామి, డి.నరసింహారావు లు విధులు నిర్వహిస్తున్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈసీ చైర్మన్,డీఐఈఓ హెచ్.వెంకటేశ్వరరావు మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసారు

# అడవిపై సర్వాధికారాలు గిరిజనులవే

అశ్వారావుపేట : ఏజన్సీ అడవి పై సర్వాధికారాలు గిరిజనుల వే నని,వారికి మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ ప్రకటించారు. ఆయన మంగళవారం మండలంలోని కావడిగుండ్ల,గాండ్లగూడెం లలో రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. మారుమూల ప్రాంతం కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు సేవ చేసుకునే అవకాశం అధికారులకు దక్కిందని అటువంటి అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే గిరిజనుల పట్ల మర్యాద పూర్వకముగా పలకరించి వారి సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తే జీవితాంతం గిరిజనులు మిమ్మల్ని దేవుళ్ళ భావిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండ కోనల్లో నివసించే గిరిజనులకు అడవుల పై పూర్తి ఆధిపత్యం ఉందని అందుకు ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్ప రాదని,అడవులలో దొరికే అటవీ ఫలాలతో మొదలుకొని ప్రతి అంశంలో వారికి హక్కు ఉంటుందని అన్నారు. కొండ రెడ్ల గిరిజనులు నివసించే ఆవాసాలు లో తప్పనిసరిగా రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఫారెస్ట్ అధికారులు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, ఫారెస్ట్ చట్టంలో ఏమైనా లోసుగులు ఉంటే గిరిజనుల సౌకర్యార్థం సవరించాలని, 9 కొండ రెడ్ల గ్రామాలలో ఉన్న గిరిజనులకు రోడ్డు, కరెంటు సౌకర్యం ఒక నెలలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అలాగే 152 సర్వే నంబర్ కింద 3372 ఎకరాల పొలం గిరిజనులకు సాగు చేసుకోవడానికి సమస్యగా ఉన్నందున దానికి సంబంధించిన సమస్యను కూడా 15 రోజుల్లో పరిష్కరించాలని, అలాగే కొత్తగా చెక్ డ్యామ్ లలో నిర్మాణానికి మూడు నెలల్లో ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గిరిజనులు కోరిన ప్రకారము మినీ ఐటీడీఏ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని, తండాలో గూడేలలో గిరిజనులకు విద్యుత్ కనెక్షన్ కొత్త కరెంట్ పోల్స్ నిర్మాణం, పోడు పట్టాలు ఉన్నవారికి పోడు పట్టాలు ఉన్నవారికి గిరి వికాసం ద్వారా కరెంటు బోర్లు మోటార్లు ఇప్పించాలని, అలాగే ఇక్కడి పాఠశాలలో పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొరకు కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు విద్యాశాఖ వారికి పంపించాలని,ఈఎంఆర్ఎఫ్ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు సమకూరుస్తున్నందున విద్యార్థులను చేర్పించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టిసి ఎండి సజ్జనార్ తో మాట్లాడి వారం రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో 12 కోట్ల గిరిజనులు నివసిస్తున్న తండాలను అభివృద్ధి దిశలో తీసుకు వెళ్ళడానికి ఎస్టీ కమిషన్ కేంద్ర ప్రభుత్వం నియమించిందని అందుకు గిరిజనులు ఏ సమస్య ఉన్న వెంటనే ప్రత్యేక వెబ్సైట్ www.ncst.nic.in% ýñ<'jatothu hussain @ncst.nic.in ద్వారా దరఖాస్తు తో పాటు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి తనకు తెలియజేయాలని మీ యొక్క సమస్యను తప్పనిసరిగా



పరిష్కరిస్తానని అన్నారు. అంతకుముందు కావడిగుండ్ల లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలను సందర్శించి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని, ప్రస్తుతం ఈ పాఠశాలలో డైనింగ్ హాల్ కిచెన్ మరియు డార్మెటరీ విద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదులు సరిపడా లేవని తన దృష్టికి వచ్చినందున గ్రామస్తులు 5 ఎకరాల స్థలం ఇస్తున్నందున వెంటనే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి పాఠశాల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ కావడి గుండ్ల, గాండ్లగూడెం గ్రామాలలోని గిరిజన రైతులకు సంబంధించిన పోడు పట్టాలు దాదాపు 60 మంది గిరిజనులకు అందించడం జరిగిందని ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి తప్పనిసరిగా సర్వే చేయించి అందిస్తామని అన్నారు. పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు బోరు మోటారు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అందరికీ అందేలా చూస్తామని, చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఐటిడిఎ ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని కానీ ఎవరు సరిగా వినియోగించు కోవడంలేదని, జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారు తప్పనిసరిగా ఖమ్మం కొత్తగూడెం హైదరాబాదు లో నెలకు 18 వేల నుండి 20 వేల వరకు వేతనం తో విధులు నిర్వహించి జీవనోపాధి పెంపొందించుకోవచ్చు అని, త్వరలో గిరిజన యువతి యువకుల సౌకర్యార్థం దమ్మపేట, అశ్వారావుపేటలో జాబ్ మేళా నిర్వహిస్తామని, గాండ్లగూడెం నుండి చెన్నాపురం వెళ్లడానికి 5 కిలోమీటర్ల మీద రోడ్డు వేయడానికి డిసెంబర్ మాసంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, ప్రతిపాదనలో రాగానే ఫారెస్ట్ వారి క్లియరెన్స్ తీసుకొని రోడ్డు నిర్మాణం పూర్తిచేసి తొందర్లోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని, పోడు పట్టాలు తీసుకున్న రైతులు తక్కువ దిగుబడి తో అధిక లాభాలు వచ్చే పంటలు వేసుకోవాలని, అలాగే బోర్లు మోటార్లు వేయని పొలాలలో చెక్ డ్యామ్ లు తప్పనిసరిగా వేసవిలో కట్టిస్తామని, ఐటీడీఏ భద్రాచలానికి రావడానికి ఇబ్బందులు పడుతున్న గిరిజనుల సౌకర్యార్థం ప్రతి నెలకు ఒకసారి దమ్మపేట లో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని, అలాగే ఐటీడీఏ కార్యాలయం కు వచ్చే గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తప్పనిసరిగా గిరిజనులు ఆ కంప్లైంట్ బాక్స్ లో వేయాలని అన్నారు. తనను సంప్రదించడానికి గిరిజనులు సోమా, గురువారాల్లో రావచ్చని, మిగతా రోజులలో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఐటీడీఏ కు రావాలని అన్నారు.అనంతరం వివిధ సమస్యల గురించి గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు.దారా ప్రసాద్ చైర్మన్ ఆధ్వర్యంలో మల్కాయిగూడెం, రామన్నగూడెం గ్రామంలోని 12 మంది సభ్యులు, 180 మంది రైతులు కలిసి నడుపుతున్న జీవా ప్రాజెక్ట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, చిరు ధాన్యాల స్టాల్ ను పరిశీలించి, వాటితో తయారుచేసిన వంటకాలను చవిచూశారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎస్పీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఏ టి డి ఓ చంద్రమోహన్, మాజీ సర్పంచులు భూ లక్ష్మి, చిలకమ్మా, డి ఈ బాపనయ్య, ఏఈ ప్రసాద్ మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యయాత్ర నుంచి....

**అటవీ పోడు భూములకు హక్కు పట్టాలివ్వాలి.**

**అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..**

**సిపిఎం ఆధ్వర్యంలో రెండో రోజు కొనసాగిన ప్రజా చైతన్య యాత్ర...**




పోలవరం/బుట్టాయగూడెం, మార్చి18,నివాస్ న్యూస్ ప్రతినిధి : జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006ను పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు మంగళవారం మండలం లోని పులిరాముడుగూడెం, కోటరామచంద్రపురం, ఆచ్చయ్యపాలెం,నూతి రామన్నపాలెం, మంగయ్యపాలెం, నిమ్మలగూడెం పంచాయతీలు రామన్నగూడెం పునరావాస కాలనీలలో ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది. ఈ యాత్రలను ఉద్దేశించి యాత్ర బృందం నాయకులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ తాతముత్తాతల కాలం నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శలు చేశారు. పోడు సాగుదార్లు వ్యక్తి గత క్లయిమ్ చేసినా ఫారెస్ట్,రెవిన్యూ అధికారులు సర్వేల పేరుతో జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర అటవీ శాఖా మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నింట్లో భాగస్వామ్యం అయ్యి తన శాఖా పనులు చేయడం లేదని విమర్శలు చేశారు. పోడు భూములు సాగు చేస్తున్న వారికి ఆదివాసీ దినోత్సవసందర్భంగా హక్కు పట్టాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి అంటూనే హక్కు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. తక్షణమే పోడు భూములకు పట్టాల కోసం క్లయిమ్ చేసిన వారందరికీ జాతీయ అటవీ హక్కు గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్లు పూర్తిగా లేవన్నారు. 77ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా సరైన రోడ్లు, డ్రైన్లు లేని గ్రామాలు ఉన్నాయని అన్నారు. అన్నిగ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలం లోని కామయ్యకుంట, రెడ్డి కోపల్లి, గోగుమిల్లి ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. రోడ్లు లేవని సాకుతో బస్సు సర్వీస్ ను నిలిపిన ప్రభుత్వం,ఆర్ టి సి అధికారులు బస్సు సర్వీస్ ను పునః రుద్ధరణ చేపట్టాలని అన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ యాత్రలో సిపిఎం నాయకులు పోలోజు నాగేశ్వరావు, చంద్రు బుల్లెమ్మ, కె భీమరాజు, ఎస్ సాయి కృష్ణ, శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## పి జి ఎల్ ఎల్ ఎం, బి ఫార్మసీ, బి టెక్ ఫలితాలు విడుదల

మచిలీపట్నం :నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా విశ్వవిద్యాలయ పరిదిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి పి జి, ఎల్ ఎల్ ఎం నాలుగవ సెమిస్టర్ , బిఫార్మసీ మూడవ సెమిస్టర్, బి టెక్ మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విడుదల చేయడం జరిగిందని పరీక్షల నియంత్రణాధికారి డా పి.వీర బ్రహ్మాచారి తెలియజేశారు. పీజీ ఎల్ ఎల్ ఎం నాలుగవ సెమిస్టర్ 95.24 శాతం, బి ఫార్మసీ మూడవ సెమిస్టర్ 92.34 శాతం, బి టెక్ మొదటి సెమిస్టర్ 68.31 శాతం ఉత్తీర్ణత సాధించారని వీర బ్రహ్మాచారి తెలియజేశారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు మార్చ్ 24. 2025 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని పునః మూల్యాంకన పూర్తివివరాలను వెబ్సైట్ (www.kru.ac.in ) పొందుపరచినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా .పి.వీర బ్రహ్మాచారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు.

## వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.


## జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.


## ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్

తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.



# నివాస్ న్యూస్ సినిమా

## అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హోమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.